




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 20 | కర్నూలు | గురువారం 26-02-2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








## రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగింది

### గత ఐదేళ్లలో 2032 ఆలయాలపై దాడులు జరిగాయి

- ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను
- కల్తీ అని తేలిన నివేదికను నాటి ఛైర్మన్ తొక్కిపెట్టారని సీఎం వెల్లడి
- నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని ఆరోపణ



అమరావతి: తాను ఎన్డీయే సమావేశంలో టీటీడీ కల్తీ నెయ్యి గురించి మాట్లాడింది జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో 'కల్తీ నెయ్యి' వ్యవహారంపై జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) జరిగిన అక్రమాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మిగతా.. 2లో

## సోము వీర్రాజుపై బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం



మండలిలో మంత్రి నారా లోకేశ్

శాసనమండలిలో సోము వీర్రాజుపై బొత్స సత్యనారాయణ వ్యక్తిగత వ్యాఖ్యలు

బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డ మంత్రి నారా లోకేశ్

2లో



### గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని

## నేనెప్పుడూ చెప్పలేదు

- కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ మిగతా.. 2లో

## ఆపరేషన్ ఆక్టోపస్...

### డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్



2లో

- 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్
- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో 127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నుంచి తెచ్చావు..?

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్

గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ

ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం

రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ

పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం

సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మిగతా.. 2లో

## 'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..

### రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు



- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. ' మిగతా.. 2లో

### చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం?

## కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు



2లో

ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి

అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం

## చొక్కాలు విప్పడం కాదు..

### మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!..


ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు

అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు..

ఆ ఎప్‌స్టీన్ లింకులే సిగ్గుచేటన్న కాంగ్రెస్ ఎంపీ

ప్రధాని 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులని వ్యాఖ్య



ఢిల్లీ: ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని మోదీ 'నగ్న రాజకీయాలు' (నంగీ రాజ్‌నీతి) అని విమర్శించగా, దానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదునైన సమాధానం ఇచ్చారు. మిగతా.. 2లో

## హెరిటేజ్‌పై ఆరోపణలు...

### అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి
- హెరిటేజ్ ప్రభుత్వానికి ఎలాంటి ఉత్పత్తులు సరఫరా చేయలేదని స్పష్టం
- భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి
- హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు



అమరావతి: అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశపూర్వకంగా మిగతా.. 2లో

## జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు బ్రేక్

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా.. 2లో

### కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు

## ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం



2లో

కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో

## తెలీదు.." ట్రంప్ భావోద్వేగం



2లో

మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు

తనపై చాలామంది కన్నేశారంటూ నిర్వేదం

## ఈస్టర్న్ డెల్టా కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కి శుభాకాంక్షలు




**కాజులూరు, ఫిబ్రవరి 25( శ్రీ చక్ర):** ఈస్టర్న్ డెల్టా కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కి పలువురు జనసేన నేతలు జన్మదిన శుభాకాంక్షలు . ఈమేరకు బుధవారం ఆయనను కలిసి పుట్టినరోజు పురస్కరించుకుని పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,జనసేన నాయకులు బొండా సూర్య సుబ్బారావు నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి తహసీల్దార్ గా వెంకటేశ్వరావు బాధ్యతలు స్వీకరణ



**జీలుగుమిల్లి ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర ):** జీలుగుమిల్లి ఇన్చార్జి తహసీల్దార్ గా జంగారెడ్డిగూడెం సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తున్న జి . వెంకటేశ్వరరావు ను నియమించగా ఆయన బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు గతం లో ఇదే మండలం లో ఒక నెల పాటు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో వివాదాస్పద భూముల జోలికి పోనని అన్నారు..

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చింతలపూడి బ్రాంచ్ వారి బీమా చెక్కు అందజేత



**ఏలూరు ఫిబ్రవరి 25(శ్రీ చక్ర):** ఏలూరు పట్టణ పరిధిలోగల ప్రశాంత్ నగర్ నివాసి తొండవరపు రత్నం శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చింతలపూడి బ్రాంచ్ నందు 2024 డిసెంబర్ 10వ తేదీన 20,000/-రూ. ప్రీమియంతో న్యూ శ్రీ లైఫ్ పాలసీ తీసుకున్నారు. తక్కువ సమయంలో 2025 డిసెంబర్ 12వ తారీఖున మరణించినారు. సదరు వ్యక్తి కూతురు నామిని అయిన రాజేశ్వరి కలవ కు 1,76,210/- చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ూ+వీ చిరంజీవి . బ్రాంచ్ మేనేజర్ కిరణ్ బాబు యూనిట్ మేనేజర్ సాంబశివరావు. డెవలప్మెంట్ ఆఫీసర్ సుధాకర్ చేతుల మీదుగా బీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారులు పాల్గొనడం జరిగింది

## చిన్నారి పునర్విక వైద్యం కోసం పి ఎం సహాయ నిధి రూ. 50 లక్షలు మంజూరు చేయించా

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయంలో ఇటీవల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చిన్నారి పునర్విక తల్లితండ్రులు తమ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతుందని, వైద్యం కోసం సహాయం కోరుతూ నా దృష్టికి తీసుకువచ్చారనీ. వారి ఆవేదనను విని వెంటనే స్పందించి, పునర్వికకు అవసరమైన వైద్య సహాయం తప్పకుండా అందిస్తామని భరోసా ఇచ్చాననీ, నా ప్రయత్నాల ఫలితంగా పునర్విక చికిత్స కోసం ప్రధాని సహాయ నిధి (ూవీ =వశ్రీఅవట ఖీబఅ) నుంచి రూ.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం అన్నారు. ఇది పునర్విక కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయమని, ఈ సహాయం సాధ్యమయ్యేలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కేంద్ర వైద్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని. ప్రజల ఆరోగ్యం నా మొదటి బాధ్యత అంటూ చిన్నారి పునర్విక త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలనే ఆకాంక్షతో, ఆమె కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## కోర్టు కేసులు వేగంగా పరిష్కారానికి చర్యలు

### కోర్టు కేసుల సమీక్షలో కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** నగరపాలక సంస్థకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు వేగంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కోర్టు కేసుల స్థితిగతులపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పిటిషన్‌దారులు, న్యాయవాదులతో సమన్వయం చేసుకుని వేగవంతంగా పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటర్ల దాఖలు, న్యాయస్థానాల ఆదేశాల అమలు వంటి ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఇంచార్జి సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, లీగల్ అడ్వైజర్ కృష్ణమూర్తి, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకంగా డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం




**రామచంద్రపురం, ఫిబ్రవరి 25( శ్రీచక్ర):** రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి మెమోరియల్ హాల్ లో బుధవారం విద్యావేత్త డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి 31 వ వర్ధంతి కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లయన్ జివి రావు డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రుద్రయ్యచౌదరి విద్యా రంగంలో గొప్ప ధ్రువతార అని అభివర్ణించారు. ప్రజా వైద్యుడు డాక్టర్ చెలికాని స్టాలిన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుద్రయ్య చౌదరి చిత్రపటానికి పలువురు పట్టణ ప్రముఖులు ఆయన శిష్యగణం పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ.... రుద్రయ్య చౌదరి గొప్ప దార్శనికుడని కొనియాడారు. రుద్రయ్య చౌదరితో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ గుర్తుతెచ్చుకున్నారు. రుద్రయ్య చౌదరి విద్యారంగానికి అమూల్యమైన సేవలు చేశారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి కొప్పర్తి వెంకటరమణమూర్తి వర్తమాన సమాజంలో చరిత్ర అధ్యయనం - ప్రాముఖ్యం అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వెంకటరమణమూర్తిని ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ ద్వారా మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసారు. అనంతరం గణిత రంగంలో విశిష్టమైన సేవలు చేసిన పట్టణానికి చెందిన డాక్టర్ కె వి వి సత్యనారాయణకు మోడరన్ ఫౌండేషన్ తరపున మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు ఆధ్వర్యంలో "గణిత మహర్షి" పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సత్యనారాయణ స్పందిస్తూ... గొప్ప విద్యావేత్త రుద్రయ్య చౌదరి వర్ధంతి రోజున ప్రతిష్టాత్మక మోడరన్ ఫౌండేషన్ గణిత మహర్షి పురస్కారం పొందటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రుద్రయ్య చౌదరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... రుద్రయ్య చౌదరి తనకు గురు సమానులని పేర్కొన్నారు. నేటికీ ఆయన ఆదర్శాలే తనకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ వందన సమర్పణలో భాగంగా మాట్లాడుతూ... ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రముఖ విద్యావేత్తగా రుద్రయ్య చౌదరి విశేషమైన ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమాన్ని మోడరన్ విద్యాసంస్థలు వేదికగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, హైస్కూల్ హెచ్. ఎం. చిట్టిబాబు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, డిగ్రీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణే లక్ష్యంగా పని చేయాలి

డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ చేయించాలి

అసాంఘిక కార్యకలపాల పై నిఘా ఉంచాలి

పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం

ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కర్నూలు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పని చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ ఎక్కువగా చేయాలన్నారు. పోలీసు స్టేషన్ల ను ఆశ్రయించే బాధితుల ఫిర్యాదుల సమస్యలపై సత్వరమే స్పందించి న్యాయం చేయాలన్నారు. నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేస్తేనే పోలీసు శాఖ కు మంచి పేరు వస్తుందన్నారు. కార్డన్ సెర్చ్ లు, రాత్రి గస్తీలు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్, పల్లె నిద్ర కార్యక్రమాలు, గ్రామాల సందర్శనలు, ఆకస్మిక తనిఖీలు, బైండో వర్ లు, పిడి యాక్టులు నమోదు చేయాలన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వారి పై జిల్లా బహిష్కరణలు, పిడి యాక్టులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, రోడ్డు ప్రమాదాలు,మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, దొంగతనాల కేసులు, ప్రాపర్టీ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే పెట్రోలింగ్ వాహనాలతో సైరన్స్, లౌడ్ స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేయాలన్నారు. దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీలు పెంచాలన్నారు. పోక్సో కేసులలో ఖచ్చితంగా నిర్దేశించిన సమయంలోపే ఛార్జ్ షీట్ వేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకంగా ప్రతి ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేయాలన్నారు. డీజీపీ చేపట్టిన " వజ్ర ప్రహర్ " కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణ పై నిఘా ఉంచాలన్నారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. ప్రతి సబ్ డివిజన్ లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు చేయాలన్నారు. డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ చేయించాలన్నారు. సైబర్ నేరాల బారిన పడి బాధితులు లక్షలలో డబ్బులు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదులు వస్తే సైబర్ క్రైమ్ క్రింద వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులలో సిసియస్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. నేర చరిత్ర, చెడు ప్రవర్తన ఉన్న వారి పై ఫిర్యాదులు వస్తే వెంటనే కేసులను నమోదు చేయాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలోని జాతీయ రహదారుల పై టోల్ గేట్స్ వద్ద, ముఖ్యమైన ప్రాంతాలలో అర్ధరాత్రి దాటాక హెవీ వెహికిల్స్ డ్రైవర్లు నిద్రమత్తులోకి వెళ్లకుండా వారి ముఖాలు నీళ్లతో కడిగిస్తూ స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలను బాగా చేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూగస్తీ తిరిగే పోలీసులు రాత్రివేళల్లో రేడియం జాకెట్స్ , ఎల్ ఈ డి బ్యాటన్స్ ధరించాలన్నారు.గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి, మరియు డిపిఓ మినిస్టిరియల్ సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, హేమలత, భార్గవి , డిపిఓ ఎఓ విజయలక్ష్మీ, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### లిజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుదవారం ఉపాధి హామీ కింద జరుగుతున్న పనుల పురోగతి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులలో భాగంగా జిల్లాలో మొత్తం 704 పనులు, 72.69 కోట్ల రూపాయల అంచనాతో మంజూరయ్యాయని, ఇందులో 634 పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. ఇంకా 70 పనులు ప్రారంభం కావాల్సి ఉందని, వీటిని ఈ శనివారం లోపు ప్రారంభించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు. కృష్ణగిరి మండలంలో 17 పనులు మంజూరు కాగా, 2 పనులు మాత్రమే ప్రారంభమయ్యాయని, మిగిలిన పనులను శనివారం లోపు ప్రారంభించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజినీర్ ను ఆదేశించారు. అదే విధంగా పత్తికొండ, తుగ్గలి మండలాల్లో ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. నిరక్షరాస్యులైన మహిళల కోసం నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో ద్వారా మొత్తం 8 పాఠాలు ఉండగా, ఇప్పటికే 7 పాఠాలు పూర్తయ్యాయని. మిగిలిన ఒక పాఠాన్ని మరియు రెండు వర్క్‌షీట్లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్చి 15 వ తేదీన నిర్వహించబోయే పరీక్షకు 1,61,000 మంది అభ్యాసకులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలోని కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రం లేదా పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా గుర్తించి, ఇన్విజిలేటర్లుగా పాఠశాల ఉపాధ్యాయులను లేదా అంగన్‌వాడీ టీచర్లను నియమించాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిడి డీఆర్డీఏ , పిడి మెప్మా , డి ఈ ఓ మరియు ఇతర సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ , ఎంపిడిఓ లను ఆదేశించారు. కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో ఎక్కువ శాతం పెండింగ్ ఉందని సర్వే లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పి-4 కార్యక్రమం కింద నమోదైన బంగారు కుటుంబాలలో పెండింగ్ లో ఉన్న కుటుంబాల వెరిఫికేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి, డ్వామా ఇంచార్జి పిడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వీరశైవ లింగాయతులకు కేటాయించాలి



**కౌతాళం, ఫిబ్రవరి,25 (శ్రీ చక్ర):** -dఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవిని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కాకుండా పార్టీకి ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి చైర్మన్ పదవిని ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ మంత్రాలయం నియోజకవర్గం లో అడుగుపెట్టే సమయంలో శైవ క్షేత్రమైన ఉరుకుంద ఈరన్న ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవిని వీరశైవ లింగాయతులకు కేటాయిస్తానని గట్టిగా హామీ ఇచ్చారు.మేము గత 30 సంవత్సరాలుగా మంత్రాలయం నియోజకవర్గంలో కష్టపడిన నాయకులు కాకుండా మన నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి,ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జిల్లాలోని ఒక మంత్రి కుటుంబానికి పదవి ఇప్పించడానికి మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పూర్తిగా వత్తాసు పలకాడని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.మంత్రాలయం ఇంచార్జ్ పదవి కోసం టీజీ పాండురంగయ్య శెట్టి కి తన ఇంచార్జ్ లెటర్ ప్యాడ్ ద్వారా సిఫార్స్ చేయడం టిడిపి నాయకులకు,కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచారని టిడిపి శ్రేణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిడిపి అ ది ష్టా న ం పునరాలోచించుకోలేకపోతే రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో మరియు స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి సీనియర్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో వీరశైవ లింగాయత్ లళి9:39 ్రవీ, 2/25/20266 o91 90001 93774: లు అందరూ కలిసి రాబోవు ఎన్నికల్లో టిడిపి పార్టీకి తగిన బుద్ధి చెబుతామని వారు గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సీనియర్ నాయకులు చెన్న బసప్ప,బాపూరాం శివ మోహన్ రెడ్డి,పన్నాగ స్వామి,భరద్వాజ్ శెట్టి, కొట్రేష్ గౌడ్ ,మాధవరం అమర్నాథ్ రెడ్డి,కుమ్మలూరు వీరేష్, ఎరిగెరి శేఖర్, ఉప్పరహాలు గోపాల్ రెడ్డి,రౌడూర్ అలీ సాబ్, కృష్ణమోహన్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,ఎల్లారెడ్డి,నడిగేని మహాదేవ,చిన్న తాయన్న, వీరారెడ్డి, కొండగిరి వీరారెడ్డి, విజయరామ రెడ్డి, బాపూరం వెంకటరెడ్డి, ఉరుకుంద కురుగోడప్ప, ఉరుకుంద రవి, పెద్ద ఎత్తున వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర



# అంతర్జాతీయ వేదికపై మరో మారు అడుగుపెట్టనున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** భారతదేశం జర్మనీ దేశం పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నియమితులయ్యారు.దీంతో అంతర్జాతీయ వేదికపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మరో మారు అడుగుపెట్టనున్నారు.ఈ సందర్భంగా బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై దేశ సేవ చేసే ఈ గొప్ప అవకాశం నాకు రావడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని. భారతదేశం --జర్మనీ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో, రెండు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం సార్థకమైన పార్లమెంటరీ సహకారం అందించడంలో నేను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆమె చెప్పారు. భారతదేశం పక్షాన జర్మనీ దేశం టూర్ కు తనను ఎంపిక చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, భారత పార్లమెంట్ లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, ప్రోత్సహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# శనగ రైతులకు క్వింటా రూ.5,875 మద్దతు ధర లిదళారులను నమ్మి మోసపోవద్దు

### ఆలూరు మండలంలో మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):** శనగ పంటను పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటా కు రూ.5,875 మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. మంగళవారం ఆలూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగ మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రత్యక్షంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ, తూకం, రికార్డుల నిర్వహణ, రైతుల సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శనగ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇప్పటి వరకు మండలంలో మొత్తం 252 మంది రైతులు శనగ అమ్మకానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు వెంటనే నమోదు చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర ప్రయోజనం పొందాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. శనగ కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 9% నుండి 12% మధ్య ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ పంటను పూర్తిగా ఎండబెట్టి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. దళారులను నమ్మి తక్కువ ధరకు పంట అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని రైతులకు జేసీ తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత వ్యవసాయ శాఖ లేదా కొనుగోలు కేంద్ర అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్, సంబంధిత శాఖాధికారులు, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీని బలోపేతం చేస్తాము

### -జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న

### -జనసేన పార్టీలోకి 25 కుటుంబాలు



**మంత్రాలయం , ఫిబ్రవరి 25,(శ్రీచక్ర) :** మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన అన్నారు. బుధవారం కౌతాళం మండలంలోని ఆగసులదిన్నె గ్రామానికి చెందిన25 కుటుంబాల ప్రజలు మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బి. లక్ష్మన్న స్వగృహంలో జనసేన పార్టీ లో చేరారు. వారి ఇన్చార్జ్ బి .లక్ష్మన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఒక పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే , రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వాల్మీకి బీ లక్ష్మణ తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అండగా ఉంటానన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీని బలోపేతం చేస్తున్నట్లు ఆయన మరో సారి తెలిపారు.అనంతరం పార్టీ లో చేరిన వారు ఇన్చార్జ్ బి. లక్ష్మన్న కు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నాగరాజు, మునిస్వామి, దావీద్, పేత్రయ్య, తిక్క స్వామి, పామన్న, బుడదొడ్డి, రాముమరియు ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఉరుకుంద గ్రామ సర్పంచ్ టి.రాధా,

**కౌతాళం, ఫిబ్రవరి, 25 (శ్రీ చక్ర):-** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి కి నారా లోకేష్ కి ,పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు కి ఉరుకుంద గ్రామ సర్పంచ్ టి.రాధా రాజీనామా లేఖను ఫ్యాక్స్ ద్వారా అధిష్టానానికి పంపించారు. తెలుగుదేశం పార్టీ కోసం గత 30 సంవత్సరాలుగా ఎంతో మంది నాయకులు,కార్యకర్తలు తమ ధన,ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలుగా పనిచేసిన వారిని గుర్తించకుండా ఎవరికో అమాయకులకు పదవులు కట్టబెట్టడంతో మనస్థాపానికి గురైన సర్పంచ్ టి.రాధా టిడిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. యువనేత నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా శైవ దేవాలయాలలో చైర్మన్ పదవులను వీరశైవ లింగాయతులకు చైర్మన్ పదవిని కేటాయిస్తానని మాటిచ్చారని ఆ మాటకి విలువ ఇవ్వకుండా కనీసం టిడిపి పార్టీ సభ్యత్వం కూడా లేని వ్యక్తి పాండురంగయ్యశెట్టి కి కౌతాళం మండలం,ఉరుకుంద గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహం ఈరన్న స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని కేటాయించడం జరిగిందన్నారు.మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీని రక్షించే బాధ్యత నారా లోకేశ కి బాధ్యతలు ఉండడంతో శైవ క్షేత్రం అయిన శ్రీ లక్ష్మి నరసింహం ఈరన్న స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పదవిని వీరశైవ లింగాయత్లకు చైర్మన్ పదవిని కేటాయించకపోవడంపై టిడిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఉరుకుంద గ్రామ సర్పంచ్ టి.రాధా విలేకరులకు తెలిపారు.

# ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపాలి



**కోట : ఫిబ్రవరి 25 శ్రీ చక్ర):** కోట మండలం గూడలి పంచాయితీ లో ఎయిర్టెల్ కంపినీ వారు సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టారు.అయితే బుధవారం పలువురు గ్రామస్థులు సెల్ టవర్ నిర్మాణ పనులు నిలపాలని తెలిపారు.ఈ సెల్ టవర్ నిర్మాణం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ప్రస్తుతం ఈ నిర్మాణ పనులు ఆపాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడలి. ఉపసర్పంచ్ పల్లెమల్లు.విజయ సారధి రెడ్డి,వైసీపీ సీనియర్ నేత వేమారెడ్డి.షనీల్ రెడ్డి,వెంకట కృష్ణయ్య,నాగార్జున్,రమేష్,తదితర గ్రామస్థులు ఉన్నారు.



**కౌతాళం : ఫిబ్రవరి 25: (శ్రీచక్ర )** బదినేహల్ గ్రామంలోని ప్రజలు మా గ్రామానికి నీళ్లు కావాలని అడిగిన వెంటనే కష్టాలు తెలుకోని నీటి గుమ్మిలు,కోత్త తాగునీటి కుళాయిలు ఏర్పాట్లు చేయించి ఈ రోజు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి బి.ఆర్.వీరభద్ర గౌడ సర్పంచ్ ప్రసన్న గౌడ సాయి దత్త గౌడ,ప్రత్యేక పూజలు నిర్వహించి కుళాయిలు,గుమ్మిలు ప్రారంభించారు,ప్రజల దాహార్తి తీర్చిన ప్రజా నాయకుడు మన మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ప్రత్యేకంగా గ్రామ ప్రజల తరపున వై.సి.పి, సీనియర్ నాయకులు బి.ఆర్.వీరభద్ర గౌడ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడ హర్షం వ్యక్తపరిచి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసుకొని మేము ఎప్పుడు బాల నాగిరెడ్డి వెంటే ఉంటామని రాబోవు ఎన్నికల తర్వాత అఖండ విజయం సాధించి మంత్రిగా చూస్తామన్నారు.గ్రామ యువకులు,అత్రి గౌడ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి ప్రజాదరణ కలిగిన వ్యక్తి మంత్రాలయం ప్రజలకు దేవుడు ఇచ్చిన గోప్ప వరం అన్నారు.అలాగే ఎస్సిలు తమ విద్యుత్ చార్జీల విషయమై ఆర్జి ఇచ్చుకున్నారు,బీసీలు కూడ వారికున్న సమస్యపై ఆర్జి ఇచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చిన ప్రతి నాయకులకు,సోషల్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విశ్వనాథ రెడ్డి,ముదుక రెడ్డి,వినోద్ ఎరిగేరి నీలకంట రెడ్డి,మండల యం.పి.పి.అమరేష్, మాబు సాబు,కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, అవతారం ప్రజలుకార్యకర్తలుఇతర గ్రామాల నాయకులుఅత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దేవర మహోత్సవంలో గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించిన తీర్చిన ఎమ్మెల్యే బీవీ,



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 25 (శ్రీ చక్ర):-** నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో శ్రీ కోటేశ్వర మాత దేవర మహోత్సవంలో భాగంగా రెండో రోజు ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ఉచిత మంచినీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేసి వార్డు,వార్డులో ట్రాక్టర్ తో వాటర్ ట్యాంక్ ని తరలించి గ్రామంలోని దేవర మహోత్సవం సందర్భంగా గ్రామంలోకి ట్యాంకర్లతో నీటిని తరలించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. నందవరం మండలం టిడిపి అధ్యక్షులు ఖాసీం వలి సహకారంతోనే ఉచిత మంచి నీటి సమస్యను ట్యాంకర్లతో సరఫరా చేయడం జరిగిందని మాచాపురం గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బడేసావలి, రంజాన్, ఆంజనేయులు,ప్రాణేశ్, తేజ, హనుమంతు కోదండరాముడు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలకు అండగా టీడీపీ నేత ఉచ్చూరు.రవీంద్రనాథ్ రెడ్డి



**కోట : ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర):**కోట మండలం జరుగుమల్లి గిరిజన కాలనీ నిరుపేదలకు టిడిపి నేత ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి అండగా నిలిచారు.ఇటీవల జరుగుమల్లి గిరిజన కాలనీకి చెందిన చెంచయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో చెంచయ్య ఉత్తర క్రియలు ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి చెంచయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉచ్చూరు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన చెంచయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.పంచాయతీ పరిధిలో ఎవరికి ఏ సమస్యలు ఉన్నా ఇబ్బందులు వచ్చినా వాటిని పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఈదూరు.ఏడుకొండలుకుటుంబానికి5000ఆర్థిక సహాయంఅందించిన నేదురుమల్లి.హరిచంద్రారెడ్డి



**కోట : ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర):** కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన ఈదూరు కొండయ్య బుధవారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఏడుకొండలు కుటుంబ సభ్యులకు కర్మక్రియల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఏడుకొండలు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనో ధైర్యాన్ని ఇచ్చారు.అధైర్య పడవద్దని మీకు ఏ ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని ఈ సందర్భంగా నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఏడుకొండల కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఏడుకొండలు కుటుంబ సభ్యులు హరీష్ చంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరీష్ చంద్రారెడ్డితో పాటు పెనగలూరు హర్షవర్ధన్ రెడ్డి,కోటయ్య,ఉదయ్,చిన్న,సునీల్,రవికిరణ్, హరి,నెల్లూరుజిల్లా విద్యార్ది విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల.రమేష్ ఉన్నారు.

# ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

### ప్రభుత్వ పాఠశాలల 8, 9 తరగతుల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర మెటీరియల్ అందజేత



**కోట : ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర):**కోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ 9వ తరగతి విద్యార్థులలో సామాజిక చైతన్యం,నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఏంబేటి వెంకట కృష్ణయ్య తెలిపారు.బుధవారం మండలంలోని కోట బాలికలు,కోట బాలురు,చిట్టేడు, ఊను గుంట పాలెం,గూడలి,కొక్కుపాడు,కొత్తపాలెం, ఉత్తమ నెల్లూరు,పెద్ద గోవిందపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకమును ఆర్. వి. ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను విద్యార్థులు చిన్నప్పటి నుంచి తెలుసుకోవాలని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు మార్గదర్శకమని ఆయన స్ఫూర్తితో విద్యలో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం,సామాజిక సంస్కరణలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర, వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తీకరించాలన్నారు.విద్యార్థుల్లో పఠన అలవాటు, చరిత్రపై ఆసక్తి, సమాజం పట్ల బాధ్యత భావం పెంపొందించడం,ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.పోటీలలో ప్రతి పాఠశాలకు మొదటి బహుమతి 3 వేలు రూపాయలు, ద్వితీయ బహుమతి 1000 రూపాయలు, అలాగే ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాలోని ముఖ్య అధికారి చేతులు మీదుగా బహుమతులు అందజేయబడతాయి.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత పేర్నాటి.శ్యాం ప్రసాద్ రెడ్డి ని కలిసిన చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి...,

### వైసీపీ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా...

### చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి వెల్లడి.



**కోట : ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర):**వైసీపీ నేత పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డిని కోట మండలం విద్యానగర్ గ్రామానికి చెందిన జిల్లా వైసీపీ యూత్ వైస్ ప్రెసిడెంట్ చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,బొకేను అందజేశారు.ఈ సందర్భంగా బుధవారం నెల్లూరులోని వైసీపీ నేత పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి నివాసంలో చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి కలిసి జిల్లా వైసీపీ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడంతో కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ ప్రభుత్వంపై ప్రజలు అసంపూర్తిగా ఉన్నారని, అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన పూర్తి హామీలను నెరవేర్చలేదని ప్రజలు నిరుత్సాహంగా ఉన్నారని తెలిపారు.అధికార పార్టీ నాయకులు హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి చేస్తున్నామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారే తప్ప అభివృద్ధి ఎక్కడా కాన రావడం లేదని ప్రజలే చెప్తున్నారని తెలిపారు.రానున్న మూడు సంవత్సరాల్లో నైనా ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.తమ నాయకులు వైసిపి పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో లేనప్పటికీ కూడా పలు కార్యక్రమాల నిమిత్తం వస్తున్నారనే సమాచారంతో ముందస్తుగానే మరెంతో మంది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఎదురుచూస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తమ నాయకులు పలు కార్యక్రమాలకు వస్తున్నాడని తెలిసి ప్రజాభిమానులు గుంపులు గుంపులుగా ఉండడం చూసి ప్రస్తుత అధికార పార్టీ ఓర్వలేకపోతున్నారన్నారు.ప్రజల ద్వారా అభిమానాన్ని చాటుకున్న నాయకుడు ఉన్నాడంటే అలాంటి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డే నని కొనియాడారు. అంతేకాకుండా వైసిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమకు ఈ పదవి నియమించడంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి,నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని.గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగ.మురళి,కోట మండల అధ్యక్షులు పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి లకు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు

# జిల్లా స్థాయి “వక్త-2026 “ పోటీలలో గూడలి హైస్కూల్ విద్యార్థి నాగ శరత్ కి ద్వితీయ బహుమతి





**కోట : ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర):**జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ జీవీకే మెమోరియల్ నెల్లూరు ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్త -2026 జిల్లా స్థాయి పోటీలలో కోట మండలం, గూడలి హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎ.నాగ శరత్ పాల్గొని జిల్లా స్థాయిలో “ద్వితీయ “ బహుమతి గెలుపొంది, మెమెంటో,మూడువేల రూపాయలు క్యాష్ ప్రైజ్ ను నెల్లూరు నగర కమీషనర్ శ్రీ నందన్ గారి చేతులు మీదుగా బహుమానం అందుకోవడం జరిగింది.అదేవిధంగా గూడలి హైస్కూల్ హెడ్ మాస్టర్ డాక్టర్ మస్తాన్ చేమూరు వారు తెలియజేశారు.కోట మండల స్థాయిలో తృతీయ స్థానం పొందిన నాగ శరత్,జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గ్రామీణ నేపథ్యం గల విద్యార్థి,జిల్లా స్థాయిలో రాణించేందుకు తర్ఫీదు ఇచ్చిన, హెడ్ మాస్టర్,సైన్స్ టీచర్ శంకరమ్మ తో పాటు ఉపాధ్యాయులందరినీ గ్రామస్తులు అభినందించారు.గూడలి హైస్కూల్ విద్యార్థులు భవిష్యత్ లో రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎన్నో బహుమతులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# కళాశాల భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం



**వరదయ్యపాలెం ఫిబ్రవరి 25(శ్రీ చక్ర) :**డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలిఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,సత్యవేడు నియోజకవర్గం లో పాడుబడ్డ డిగ్రీ, జూనియర్ కళాశాలకు భవనాలు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ పేరిట భవనాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ రఘురామకృష్ణరాజు కు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలుపుతూ.సత్యవేడు లో డిగ్రీ కళాశాల భవనం శిధిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. అలాగే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు భవనాల 30 ఏళ్లు క్రితం నిర్మించారు. తరగతి భవనాలు కొరత, ప్రహరీ నిర్మాణం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ఇప్పటికే వివరించాను.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెంటనే నిధులు కేటాయించి భవనం, ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలి.డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణం చేపట్టాలి.ముఖ్యమంత్రి నాకు అన్నీ రకాల సహాయం చేశారు.. నాకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించారు. ఈ ప్రభుత్వం లో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనం నిర్మాణానికి నియోజకవర్గంకు రూ.50 లక్షలు ఖర్చు చేసి కట్టిస్తామని మాటిచ్చి చేయలేదు అధ్యక్షా.మన ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గానికి రూ.50 లక్షలు, మండలానికి రూ.30 లక్షలు చొప్పున భవన నిర్మాణానికి మంజూరు చేస్తామని, ఇందుకు స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ లకు ఫైల్ కూడా పంపించారు.నేను పుత్తూరులో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ సంఘం అధ్యక్షునిగా గత 50 సంవత్సరాలుగా ఉన్నాను. భవనం కట్టించారు.మంచి కార్యక్రమం జరిపించడానికి భవనం కావాలి.ఈ హౌస్ లో 30 మంది రిజర్వుడు(ఎస్సీ, ఎస్టీ) ఎమ్మెల్యేలు ఉన్నాము. పుత్తూరు, తిరుపతి లలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనాలు ఉన్నాయి.విద్యా శాఖ మంత్రి స్పందించి కనీసం అవసరం ఉన్న చోట, సత్యవేడు నియోజకవర్గం తో పాటు మిగిలిన ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు ఎమ్మెల్యేలు ఉన్న చోట విద్యా ప్రదాత.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలని మీ ద్వారా(స్పీకర్) సవినయంగా కోరుతున్నాను.

# మార్కాపురం నూతన ఆర్డీవో గా పి.ప్రభాకర్




**మార్కాపురం ఫిబ్రవరి 2(5 శ్రీ చక్ర):**మార్కాపురం నూతన జిల్లా కేంద్రం ఆర్డీవో గా పెంచల ప్రభాకర్ రావు నియమితులయ్యారు.ఈయన గుంటూరు జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై రానున్నారు. ఇప్పటివరకు మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ గా పని చేసిన మాదాల శివరామిరెడ్డి తిరిగి శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డిసి) గా వెళ్లనున్నారు.ఆర్టీవో గా నియమితులైన ప్రభాకర్ ఈ నెల 26 తేదీ బుధవారం ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**మార్కాపురం ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర) మార్కాపురం/దోర్నాల:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రకాశం జిల్లాలో పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా రూ.456 కోట్లతో నిర్మించనున్న ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేసేందుకు మధ్యాహ్నం 1:32 గంటలకు హెలికాప్టర్ ద్వారా దోర్నాల మండలం, గంటవానిపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు హెలిప్యాడ్ వద్ద బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికే కార్యక్రమంలో పాల్గొన్నారు,అలాగే మర్యాదపూర్వకంగా కలిసి మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి, ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు అంకితం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరి అభ్యర్థనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ, "తప్పకుండా చేద్దాం" అని ఆప్యాయంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఎన్డీఏ ప్రభుత్వానికి ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు సీఎం పర్యటనలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మరియు జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బట్టగిరివారి.వివాహమహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా,జంకే




మార్కాపురం ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర): మార్కాపురం పట్టణంలోని బి.కన్వెన్షన్ హాల్ నందు బట్టగిరి చిన్న వెంకట రంగారెడ్డి,పద్మశ్రీ గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయిననూతనవధూవరులుఅయినకాత్యాయని,నాగార్జునరెడ్డి గార్లను ఆశీర్వదించిన గిద్దలూరుమాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీఇంచార్జిఅన్నారాంబాబు ,మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి ఎన్‌ఆర్ఐ రాజీవ్ ఆలూరి




**మార్కాపురం ఫిబ్రవరి 25 (శ్రీ చక్ర)** మార్కాపురం: ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఎన్నారై ఒంగోలు వాసి, కార్యక్రమం దాత ఆలూరి రాజీవ్ అభిప్రాయపడ్డారు. మార్కాపురం పట్టణంలో ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు నెలల కాలం కుట్టు శిక్షణ పూర్తి చేసుకొని వెళుతున్న సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్లను ఆయన ప్రధానం చేశారు. ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. వారి అభిప్రాయాలను, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మహిళలకు కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ మాతృమూర్తి ఝాన్సీ, ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర, చరణ్, స్థానిక కమిటీ సభ్యులు రామకృష్ణ, గోపాల్,రవి, శిక్షకులు హారతి, సుజాత,కో ఆర్డినేటర్ శ్రీధర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్య సేవలు నేటి యువ కవులకు ఆదర్శం



**మార్కాపురం ఫిబ్రవరి 25 (శ్రీ చక్):** మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం తెలుగు కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్, సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భావ కవితా రంగంలో కృష్ణ శాస్త్రి ఒక ముఖ్య అధ్యాయశీ. ఆయన రేడియాలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయటం ద్వారా ప్రఖ్యాతి పొందారని, చిన్నవయస్సు నుండే రచనలు ప్రారంభించరాని, ఆయన రాసిన కృష్ణపక్షం కవితా ప్రస్థానంలోనూ, తెలుగు సాహితీ చరిత్రలోనూ ఒక ముఖ్య ఘట్టం.ఒకసారి ఆయన విజయవాడ నుండి బళ్ళారికి రైలులో వెళ్తుండగా చుట్టూ ఉన్న పొలాల సౌందర్యానికి, రైలు లయకు పరవశించి ఆకులో ఆకునై, పూవులో పూవునై అని పలవరించారంట. అది తెలుగు భావ కవితా యుగంలో ఒక ముఖ్య క్షణమని, ఆయన సాహిత్య సేవలు గుర్తించి ప్రభుత్వం కళాప్రపూర్ణ, సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ బిరుదులతో ఘనంగా సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.


# ఏది తల్లీ గట్టుంటది నాటి సాహిత్యం

## ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

**ఇలా తీసుకోవాలి..**

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**


కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

**శిరోజాలు, ముఖానికి..**

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# వావ్.. ఆమె ఫుల్ ఖుషీ





కాలం ఎంత మారినా.. నేటికీ అతివ గడప దాటాలంటే తల్లిదండ్రుల అనుమతి కావాలి. భర్త తోడుగా ఉంటేనే విహారయాత్ర! కుటుంబం వెంట ఉంటే తీర్థయాత్ర! అంతేకానీ, ఆమె తన స్నేహితులతో ఊరు దాటడమూ గగనమే! ఇలాంటి ఒంటరిగా విహారయాత్రలకు వెళ్లే ఆడవాళ్లు సాహస వనితల్లాగానే కనిపిస్తారు. కుటుంబ సమేతంగా పర్యాటక ప్రాంతాలు చుట్టిరావడం తప్ప.. ఫ్యామిలీ లేకుండా విహరించాలనే ఆలోచన కూడా చాలామంది మహిళలకు రాదు! కానీ, సుమిత్ర సేనాపతి రంగప్రవేశం తర్వాత సీన్ మారింది. మగువలంతా మనసైన పర్యటనలకు సై అంటున్నారు. ఆమె ప్రారంభించిన 'వావ్ క్లబ్'తో గుంపులు గుంపులుగా అతివలంతా విహార యాత్రలకు వెళ్లొస్తున్నారు. సోలో పర్యటనలూ చేస్తూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రపంచాన్ని చూసి రావాలనే కోరికతో ఉన్న మహిళల కోరిక నెరవేరాలంటే చాలా ఆటంకాలు దాటాలి. ప్రయాణ మార్గంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఉంటాయి. చదును చేసి రహదారి వేస్తే జర్నీ సాఫీగా సాగిపోతుంది. లోతైన నదులను వారధులు దాటిస్తాయి. అలాగే ట్రావెల్ చేయాలనుకునే మహిళలకూ ఎదురయ్యే అవరోధాలను వావ్ క్లబ్ దాటిస్తుంది. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని పరిస్థితులు. భద్రతకు భరోసా లేకపోవడం, మగతోడు ఉంటేనే ట్రావెల్ అనే పాత మాటలు కట్టిపెట్టి, చేయిచేయి కలిపి సాహస యాత్రలు చేసొద్దామని వావ్ క్లబ్ కొత్త హామీ ఇస్తున్నది. 2005లో సుమిత్ర సేనాపతి ఈ క్లబ్‌ను ప్రారంభించారు. ఇరవై ఏళ్లుగా వేల సంఖ్యలో మహిళా బృందాలకు కొత్త ప్రపంచాన్ని చూపిస్తున్నారు. సాధారణ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా కూడా మహిళలు పర్యటనకు సిద్ధం కావొచ్చు. కానీ, ఆ బృందంలో ఉండే మగవాళ్లతో సమస్యలు రావొచ్చనే భయం. పదిమంది పురుషుల మధ్య నలుగురు మహిళలు ప్రయాణం అంటే ఆలోచించాల్సిందే! ఇక కుటుంబ సభ్యులు లేకుండా ప్రయాణం అంటే ఆగిపోవాల్సిందే! ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న మహిళలు వావ్ క్లబ్‌ని ఎంచుకుంటే ప్రపంచంలోని 52 అద్భుతమైన పర్యాటక ప్రదేశాలకు తేలిగ్గా వెళ్లి, సంతోషంగా చూసి రావొచ్చు.

### లీడ్ టు వండర్ వరల్డ్

ట్రావెలర్‌గా ఎన్నో దేశాలు చూసొచ్చిన సుమిత్ర సేనాపతికి ప్రపంచ పర్యాటకం కొట్టిన పిండి. ప్రపంచాన్ని చుట్టి రావడం కోసం 50 పర్యాటక ప్రదేశాలతో నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేసుకుని ఆమె వావ్ క్లబ్‌ని నిర్వహిస్తున్నారు. లడఖ్ ప్రాంతంలో ఎత్తయిన పర్వతాల మధ్య ఉన్న లేహ్‌లో విమానం దిగి 'ఆడవాళ్లం ఎక్కడికైనా వెళ్లొస్తాం. ఏదైనా చూసొస్తాం' అని చాటే ప్రయాణం 2005లో మొదలైంది. ఇక అప్పటినుంచి ఆమె ఆగింది లేదు. ఏడాది తర్వాత విదేశీ విహారాలు మొదలుపెట్టారు. ఈజిప్ట్‌లో దిగి నైలు నది నాగరికత వెంట నడిచివచ్చారు. మూడో ఏడాదిలో ఆనందాల రాజ్యం భూటాన్‌కు బయలుదేరారు. పులుల అభయారణ్యంలో విహరించారు. సుమిత్ర నాయకత్వంలో ఆసియా, ఆఫ్రికా, ఐరోపాతోపాటు మంచు ఖండం అంటార్కిటికానూ మహిళలు చుట్టొచ్చారు. మగవాళ్ల తోడు, సహకారం లేకుండా మహిళల నిర్వహణ, మహిళల మార్గదర్శనంలో సంతోషంగా విహరించడం విదేశీ పర్యాటకులకూ ఆశ్చర్యం కలిగిస్తున్నది.

### ట్రావెల్ ఫ్రెండ్‌షిప్

సుమిత్రకు పర్యాటక ప్రాంతాల ఆనుపానులే కాదు చారిత్రక విశేషాలు, సాంస్కృతిక ప్రత్యేకతలన్నీ తెలుసు. ఆ విశేషాలను చెబుతూ ఆమె తనతో వచ్చిన మహిళలనూ నడిపిస్తున్నారు. ఇలా వావ్ క్లబ్ ద్వారా ట్రావెల్ చేసే మహిళలు జోధ్‌పూర్ సూఫీ ఫెస్టివల్‌ని ఎంజాయ్ చేసి, వియత్నాంలో విందారగించి, బోర్డెక్స్ (ఫ్రాన్స్)లో వైన్ సేవించి, అర్జెంటీనాలో టాంగో డ్యాన్స్ ఆడి.. భారత్‌కు వస్తారు. సీజన్ సీజన్‌కు పర్యాటక ప్రాంతాలు మారతాయి. సీజన్‌కి తగ్గ ఫెస్టివల్స్, ఆహారం, మరెన్నో విశేషాలు తెలుసుకుని వాటిని చేరుకునే తారీఖుల్లో ప్రయాణాలు చేస్తుంటారు. విహార పర్వంలో సాంస్కృతిక పర్యాటకం ఎక్కువమందిని ఆకట్టుకుంటుంది. ఈ మహిళల బృందం ఆయా దేశాల్లో మహిళల అలంకరణ, కట్టుబొట్టుని చూసిరాదు. వాళ్ల ఆహార్యాన్ని ధరించి వస్తుంది. పర్యటనకు వచ్చిన మహిళలు కుటుంబాలకు దూరంగా ఉన్నామనే భావన రాకుండా యాత్రికులంతా ఒక కుటుబంలా కలిసిపోయేలా ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలను వావ్ క్లబ్ నిర్వహిస్తుంది. మహిళలకు ఉండే అభిరుచులను బట్టి మహిళలే ఇవి నిర్వహించడం వల్ల వాళ్ల మధ్య స్నేహభావమూ పెరుగుతుంది. వావ్ క్లబ్‌లో చేరడం వల్ల పర్యాటకం పట్ల ఆసక్తి ఉన్న మహిళలతో కలిసి ప్రపంచాన్ని చుట్టి రావడమే కాకుండా తోటి ట్రావెలర్స్‌తో స్నేహం ఏర్పడుతుంది. ఆ స్నేహంతో భవిష్యత్‌లోనూ మళ్లీ మళ్లీ వావ్ క్లబ్ ద్వారా కలుసుకుని మరికొన్ని రోజులు మరో ప్రాంతానికి వెళ్తుంటారు. తమ పర్యటన ఇంట్లో వాళ్లకు భారం కాకుండా మళ్లీ ట్రావెల్ చేయదలుచుకున్న మహిళలు ఈ వావ్ క్లబ్‌తో కొనసాగుతున్నారు. పర్యాటక బృందాలనే కాదు సోలో ట్రావెల్‌ని కూడా వావ్ క్లబ్ నిర్వహిస్తున్నది. ఒంటరిగా ప్రకృతి అందాలను చూసిరావాలనుకునే మహిళల భద్రతకు కావాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలన్నీ సంస్థే చూసుకుంటుంది. టూర్ డిజైన్, ట్రావెల్, హాస్పిటాలిటీ అంతా వాళ్ల బాధ్యతే! మొత్తంగా మహిళల్లో నిద్రాణమై ఉన్న విహార వాంఛను తట్టి లేపడమే కాదు, మది కోరిన మధుసీమలను చుట్టివచ్చేలా వావ్ క్లబ్ చేస్తున్నది కదూ!

# షాపింగ్ జనరేషన్



ఒకప్పుడు షాపింగ్ సందడి అంటే.. పండుగలకో, శుభకార్యాలకో మాత్రమే కనిపించేది. కానీ, జెన్–జెడ్ మాత్రం.. నిత్య షాపింగ్ మంత్రం పఠిస్తున్నది. అయితే, అన్నిటికీ ఆన్‌లైన్ మీదే ఆధారపడే ఈ తరం.. విచిత్రంగా షాపింగ్ కోసం ఆఫ్‌లైన్ స్టోర్లకు క్యూ కడుతున్నది. పేమెంట్ టెక్నాలజీ కంపెనీ.. 'అడియన్' నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 18 నుంచి 27 ఏండ్ల వయసుగల వారిలో దాదాపు మూడు వంతుల మంది (73 శాతం).. కనీసం వారానికి ఒకసారైనా ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శిస్తారట. ఈ విషయంలో బేబీ బూమర్లు (1946–1964 మధ్యలో పుట్టినవారు) 65 శాతం మాత్రమే ఉన్నారట. ఈ సర్వేలో పాల్గొన్న జెన్–జెడ్ షాపర్లలో దాదాపు సగం మంది (49 శాతం) ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తూ.. ఆయా సంస్థలకు చెందిన స్టోర్ల నుంచి డెలివరీ పొందుతున్నారట. అదే.. బేబీ బూమర్ల విషయానికి వస్తే.. 28 శాతం మంది మాత్రమే ఇలా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి, స్టోర్ల నుంచి డెలివరీ తీసుకుంటున్నారట. ఇలా.. ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శించి, నచ్చిన వస్తువును కొనుగోలు చేయడం మంచి అనుభవమని 57 శాతం మంది చెబుతున్నారు. అదే సమయంలో.. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయడం కూడా తమకు సౌకర్యంగా ఉంటుందని జెన్–జెడ్ అంటున్నది. ముఖ్యంగా, ఖరీదైన వస్తువులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తామని 38 శాతం మంది చెప్పగా.. ఇందుకు భిన్నంగా ఆఫ్‌లైన్ స్టోర్లను ఆశ్రయిస్తామని 37 శాతం మంది చెప్పారు. 'డిజిటల్ ప్రపంచంలోనే బతుకుతారు' అనే పేరు తెచ్చుకున్న జెన్–జెడ్.. షాపింగ్ విషయానికి వచ్చేసరికి ఆ హద్దులను చెరిపేస్తున్నారని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఎందుకంటే.. వారు చాలా వేగవంతమైన, ఒత్తిడి లేని షాపింగ్ అనుభవాన్ని కోరుకుంటున్నారట. మరో విషయం ఏమిటంటే, స్టోర్లలో షాపింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. జెన్–జెడ్ తరం కొన్ని నిబంధనలను పాటిస్తున్నది. బిల్లింగ్ దగ్గర ఆలస్యమైనా.. చెక్ అవుట్ లైన్లు పొడవుగా ఉన్నా.. షాపింగ్‌ను వదిలేస్తున్నారట. అంటే.. అప్పటిదాకా సెలెక్ట్ చేసుకున్న దుస్తులు, వస్తువులను అక్కడే వదిలేసి వెళ్తున్నారట. అలా.. క్యూ లైన్లలో వేచి ఉండటం ఇష్టంలేక షాపింగ్‌ను వదిలేస్తున్నట్లు 60 శాతం మంది చెప్పారు. తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతులు (క్రెడిట్ కార్డ్, యూపీఐ) లాంటివి అందుబాటులో లేకున్నా.. వీరు షాపింగ్ వదిలేస్తారట.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్‌అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# ఇప్పటికీ మీరే మా నమ్మకం



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న విషయం చాలామందికి తెలియదని ఇటీవలి ఉదంతాలు చెప్తున్నాయి. స్వతహాగానే ఇది రేవంత్‌రెడ్డికి కోపం తెప్పించింది. అదే సమయంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ఏడాది దాటినా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతిక్షణం కేసీఆర్, కేటీఆర్‌ను గుర్తుచేస్తున్నాయి. కేరళలో గత నవంబర్‌లో జరిగిన 'టీఐఈ కేరళ 2024'కు హాజరైన కేటీఆర్‌ను మంత్రిగా పేర్కొంటూ వేదికపై ఆహ్వానించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తానిప్పుడు మంత్రిని కాదని కేటీఆర్ చెప్పినా.. తమకు అలాగే గుర్తున్నారని వారు చెప్పడం గమనార్హం. ఈ రెండు ఘటనలను బట్టి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాల్సింది చాలానే ఉందన్నది నిపుణుల మాట. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'.. ఈ మాట నేను అంటున్నది కాదు. ఇటీవల కేరళ లోని కొచ్చిలో టీఐఈ (ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్) అనే అంతర్జాతీయస్థాయి సంస్థ ఏర్పాటుచేసిన ప్రముఖుల సమావేశంలో వ్యాఖ్యాత కేటీఆర్‌ను వేదిక పైకి ఆహ్వానిస్తూ తెలంగాణ ఐటీ పరిశ్రమలశాఖ మంత్రిగా సంబోధించారు. 'ఇప్పుడు కాదు' అని కేటీఆర్ సవరించిన సందర్భంలో వ్యాఖ్యాత మరో మాట అన్నారు. 'ఇంకా మేము మిమ్మల్ని మంత్రి గానే భావిస్తున్నాం. విశ్వసిస్తున్నాం' అని ఆ మాటలకు అర్థం. పారిశ్రామిక ఐటీ రంగ నిపుణులపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కేటీఆర్ ప్రభావం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఆ వ్యాఖ్యాత మాటలే తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో ఐటీ పురపాలక పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని చూసిన వారు ఎవరైనా నిజాయతీగా ఆ మాట అని తీరాల్సిందే. కేటీఆర్ మంత్రి పదవి పోయి, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంకా కేటీఆర్‌ను మంత్రిగా సంబోధించడం, ముఖ్యమంత్రి పేరును మర్చిపోవడం వంటి సంఘటనలు కాకతాళీయమే అయినప్పటికీ ప్రజలపై వారి ముద్ర ఏ స్థాయిలో ఉందన్నది మాత్రం వెల్లడవుతున్నది. హైదరాబాద్ పేరు ప్రతిష్ఠలు ప్రపంచం నలుదిశలా వ్యాపించేలా కేటీఆర్ చేపట్టిన కార్యక్రమమే 'ఫార్ములా ఈ' రేస్. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాలు పోటీ పడినప్పటికీ ఈ రేసును హైదరాబాద్‌కు రప్పించడంలో కేటీఆర్ వ్యవహార దక్షత ప్రదర్శించి విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం 'ఫార్ములా ఈ' రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ఠ పెరిగిందని పేర్కొనడం గమనార్హం. 'ఫార్ములా ఈ' రేస్ వివాదం ముదిరి పాకానపడటం రాష్ట్ర భవిష్యత్తుకు క్షేమకరం కాదని మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా ఈ' రేస్ పరమార్థం గ్రహించి రేవంత్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తే బాగుండేది. పైగా సాధించి తెచ్చిన కేటీఆర్ మీద అభియోగాలు మోపింది. అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నది. కేసీఆర్ మీద కోపం ఉంటే ఎన్నికల్లో, రాజకీయాల్లో తేల్చుకోవాలి. కానీ, ప్రజలకు, ప్రాంతానికి మేలు చేసే పథకాలను, కార్యక్రమాలను, ప్రాజెక్టులను ఏ ప్రభుత్వానివైనా కొనసాగించాలి తప్ప నీరు కార్చడం న్యాయం కాదంటున్న ప్రజల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. వివాదాలు, భయాలు సృష్టిస్తే పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయి అసలుకే మోసం వస్తుందన్న నిపుణుల హితవచనాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదు. ఉద్యమ సమయంలో నాటి సమైక్యవాది లగడపాటి రాజగోపాల్ ఓ సందర్భంలో కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులు సైతం కన్నీరు పెట్టుకునే రోజు వస్తుందని శాపనార్థాలు పెట్టారు. రెండు జర్మన్ దేశాలు కలిసినట్టుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలు తిరిగి కలిసే అవకాశం ఉందని కొందరు అంచనాలు వేశారు. కర్నూలుకు చెందిన అప్పటి ఎంపీ హైదరాబాదులో సీమాంధ్రులకు రక్షణ లేదని, తుపాకులు ఇవ్వాలని అడిగాడు. కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారు. మొత్తంగా తెలంగాణను ఒక విఫల రాష్ట్రంగా, వికల రాష్ట్రంగా చూపించడానికి, హైదరాబాద్‌ను తెలంగాణకు కాకుండా చేయడానికి స్వరాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో వ్యతిరేక శక్తులు చేయని ప్రయత్నం అంటూ లేదు. ఓటుకు నోటు ఆ కుతంత్రాల్లో భాగమే. ఇప్పుడు ఆ కుట్రలు వివిధ రూపాల్లో మళ్లీ మొలకెత్తుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేసీఆర్ పరిపాలన దక్షత, కేటీఆర్ కార్యశీలత వల్ల హైదరాబాదులో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు కేసీఆర్ వైపు వచ్చి చేరారు. పిల్లకోడిని గద్దలు తన్నుకుపోకుండా తల్లికోడి కాపాడుకున్నట్టు ప్రత్యర్థుల కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ కేసీఆర్ హైదరాబాద్‌ను కాపాడుకున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 సీట్లలో సాధించినవి కేవలం 3 కాగా, 2015 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 150 సీట్లకు గాను 99 సాధించింది. హైదరాబాద్ ప్రజలలో వచ్చిన మార్పుకు అది తొలి సంకేతం. గ్రేటర్ చరిత్రలో ఏ పార్టీ ఈ స్థాయిలో ఏకపక్ష విజయం సాధించలేదు. ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారంతో హైదరాబాద్ అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో కేటీఆర్ వందకు వంద మార్కులు కొట్టేశారు. 2009లో తొలిసారిగా అసెంబ్లీ బరిలో దిగినప్పుడు కేటీఆర్ ఉద్యమకారుడే కానీ రాజకీయాలకు కొత్త. పైగా ఆ ఎన్నికల నాటికి సిరిసిల్ల నియోజకవర్గం టీఆర్ఎస్(బీఆర్ఎస్)కు వడ్డించిన విస్తరి కాదు. అంతకుముందు అక్కడ గెలిచిన చరిత్రా లేదు. అయినా సిరిసిల్ల బరిలో దిగి నాటి నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి ప్రచార బాధ్యతలు నిర్వహిస్తూ సొంత నియోజకవర్గానికి ఒకటికి రెండుసార్లు వెళ్లినా సిరిసిల్ల ప్రజలు అర్థం చేసుకొని అక్కున చేర్చుకొని ఆదరించారు. తెలంగాణ ఉద్యమంలో అందరితోపాటు కేటీఆర్ కేసులు ఎదుర్కొన్నారు. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇక ఆయా రంగాల్లో కేటీఆర్ ప్రసంగాలను ప్రస్తుత ప్రభుత్వ అధినేతల ప్రసంగాలను పక్కపక్కనే ఉంచి సోషల్ మీడియా ఓ ఆటాడుకుంటున్నది. కేటీఆర్ ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి నిలదీసి ప్రశ్నిస్తున్నందుకు సహించలేక ఎటూ పాలు పోక మాంత్రికుల వేషాలు, మాయోపాయాలు, ఆంక్షలు, అభియోగాలకు తెగిస్తున్నారు. మొన్న ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని మరో కొత్త కేసు పెట్టారు. ఇక ఫార్ములా కేసు వ్యవహారం న్యాయస్థానం దాకా వెళ్లింది. ఏం జరుగుతుందో కాలం నిర్ణయిస్తుంది. కాగా, కేటీఆర్‌ను ఉద్దేశించి ఆ కేరళలో అన్న మాటలు తెలంగాణలో పదేపదే ప్రతిధ్వనిస్తున్నాయి. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా ఇవి తెలిస్తే వెంటనే తింటారు



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

### ప్రాణాంతక వ్యాధులు రావు..

డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

### అధిక బరువు, షుగర్‌కు చెక్..

డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి..

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

### గతంలో 7 శాతంగా అంచనా




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.


### లాభాల్లో ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.


## మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్




అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు

# క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్




దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి.

గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

# టైటాన్ బ్యాటరీతో రియల్‌మీ

# 14 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 14 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. ఇందులో రియల్‌మీ 14 ప్రో 5జీ రియల్‌మీ 14 ప్రో ం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మూడు రంగుల ఆప్షన్లలో వస్తున్నాయి. గ్రే, కలర్ చేంజింగ్ పెరల్ వైట్ ఫినిష్ , బికనీర్ పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్ సెట్ బ్యాటరీలతో వస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సోనీ ఐఎంఎక్స్896 సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 80వాట్ల పాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

**రియల్‌మీ14ప్రో 5జీ సిరీస్ ఫోన్ల ధరలు ఇలా**

రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ జైపూర్ పింక్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999, 8జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12జీబీ ర్యామ్ ం256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ బికనీర్ పర్పుల్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. అర్హత గల బ్యాంకు కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.4,000 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నెల 23 నుంచి రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.

**రియల్‌మీ14ప్రోం 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14 ప్రోం ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.83-అంగుళాల 1.5కే(1,272ఐ2,800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే, 3840 హెర్ట్జ్ పీఎండబ్ల్యూ డిమ్మింగ్, 1500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ డిస్‌ప్లే కార్నింగ్ గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ 1/1.56-అంగుళాల సోనీ ఐఎంఎక్స్896 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 8- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్896 అల్ట్రావైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ పెరిస్కోప్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్ విత్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6ఎక్స్ లాస్‌లెస్ జూమ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. రియల్‌మీ14 ప్రోం ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.2, జీపీఎస్, గ్లోనాస్, బైదూ, గెలీలియో, క్యూజడ్ఎస్ఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 80వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల టైటాన్ బ్యాటరీతో వస్తోంది ఫోన్.

**రియల్‌మీ14ప్రో 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14ప్రో 5జీ ఫోన్ 6.77-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ కోటింగ్ ప్రొటెక్షన్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్‌సెట్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 రేర్ కెమెరా విత్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ హై రెస్ సర్టిఫికేషన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ14ప్రోం 5జీ ఫోన్‌లో మాదిరే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్లు కోల్డ్ సెన్సిటివ్ కలర్ చేంజింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్నాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులకు అనుగుణంగా పెరల్ వైట్ వేరియంట్ ఫోన్ రంగులు మారుతూ ఉంటుంది. 16 డిగ్రీల సెల్సియస్ వద్ద ఫోన్ కలర్ తిరిగి వస్తుంది.

# పన్నుల భారం తగ్గించాలి

### ఇక్రా బడ్జెట్ విన్నపం




వచ్చే కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) భారం తగ్గించక తప్పదని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇక్రా స్పష్టం చేసింది. ఈ భారం తగ్గితే తప్ప వినియోగ వ్యయం పెరిగి జీడీపీ వృద్ధిరేటు పుంజుకునే అవకాశం లేదని పేర్కొంది. గత సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 శాతానికి పడిపోయిన నేపథ్యంలో ఇక్రా ఈ హెచ్చరిక చేసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు కూడా రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండాలని సూచించింది.

**రూ.1.4 లక్షల కోట్ల లోటు :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11.11 లక్షల కోట్ల మూలధన పెట్టుబడుల్లో రూ.1.4 లక్షల కోట్లు లోటు ఏర్పడే అవకాశం ఉందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అది తి నాయర్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మొత్తం మూలధన పెట్టుబడుల్లో 46 శాతం (రూ.5.13 లక్షల కోట్లు) మాత్రమే ఖర్చు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఆర్థిక సంవత్సరానికి రుణ సేకరణను నియంత్రిస్తూ మూలధన పెట్టుబడులు రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్యలు తీసుకోవాలన్నారు. **4.5 శాతం ద్రవ్య లోటు సాధ్యమే :** ఆదాయ వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం వద్ద కట్టడి చేయడం పెద్ద కష్టమేమీ కాదని నాయర్ స్పష్టం చేశారు. అపుడు మూలధన పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు.

**దిగుమతులు కట్టడి చేయాలి : ఈవై**

పడిపోతున్న రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై సూచించింది. ఇందుకోసం దిగుమతులపై సుంకాలు పెంచాలని కోరింది. ఇలా చేయడం వల్ల డాలర్లకు గిరాకీ తగ్గి, రూపాయి మారకం రేటు కుదు టపడుతుందని తెలిపింది.

**పన్నుపోటు తగ్గించండి: క్రెడాయ్**

అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహ ప్రాజెక్టులపై ఆదాయ పన్ను 15 శాతానికి కుదించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరింది. అలాగే ఈ తరహా ప్రాజెక్టులు చేపట్టే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరింది. అలాగే అందుబాటు ధరల గృహ నిర్వచనాన్నీ ప్రస్తుతం రూ.45 లక్షల నుంచి మరింత పెంచాలని విజ్ఞప్తి చేసింది.

**టూ వీలర్లపై జీఎసటీ తగ్గించాలి : హీరో మోటోకార్ప్**

కనీసం 125 సీసీ వరకు సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్ టీని 28నుంచి 18 స్థాయికి కుదించాలని హీరో మోటోకార్ప్ కోరింది.

# స్టార్ ఫిలిం మేకర్ కి క్లారిటీ లేదా..?



బాలీవుడ్ గత కొంతకాలంగా తీవ్రమైన గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఎంతోమంది స్టార్ ఫిలిం మేకర్లు వరుస పరాజయాలను చవిచూస్తున్నారు. ఒకప్పుడు ఇండస్ట్రీ హిట్ అందించిన నిర్మాతలు కూడా ఇప్పుడు మినిమం సక్సెస్ సినిమాలను నిర్మించలేకపోతున్నారు. కేవలం నిర్మాతలే కాకుండా దర్శకులు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బాలీవుడ్ ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఇష్టపడుతున్నారో అర్థం కావడం లేదు అనేది బాలీవుడ్ ఫిలిం మేకర్స్ కంప్లైంట్. ఈ నేపథ్యంలో పలువురు బాలీవుడ్ ఫిలిం మేకర్స్ ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలను చేయకుండా సేఫ్ జోన్ లో సినిమాలు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తమకు కలిసి వచ్చిన కాంబినేషన్లను వెతుక్కుంటున్నారు. అంతేకాకుండా ఒక కాంబినేషన్ హిట్ అయితే అదే కాంబినేషన్లో మరిన్ని సినిమాలు చేయాలని భావిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ తో దిల్ రాజు.. బ్లాక్ బస్టర్ ప్లాన్..! కరణ్ జోహార్ బాలీవుడ్ లో.... కరణ్ జోహార్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆయన బాలీవుడ్ ఫిలిం మేకర్ అయినప్పటికీ సినిమాల గురించి తెలిసిన ప్రతి ఒక్క ఇండియన్ కి ఆయన సుపరిచితుడు. కేవలం నిర్మాతగానే కాకుండా దర్శకుడిగా, టాక్ షో హోస్ట్గా కూడా ఆయన అందరికీ తెలిసిన వాడే. ఆయన దర్శకత్వంలో సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఆయన హిట్ సినిమా తీసి చాలా రోజులైంది అంటూ ఆయన సన్నిహితులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు స్టార్స్ తమ వారసులను కరణ్ జోహార్ బ్యానర్లో పరిచయం చేసేందుకు క్యూ కట్టేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరణ్ జోహార్ బ్యానర్ లో సినిమా చేస్తే ఏ మేరకు సక్సెస్ దక్కుతుందో ఇప్పటికే అందరికీ అర్థమయింది. కొందరు మాత్రం కరణ్ జోహార్ మళ్లీ ఫామ్ లోకి వస్తాడు ప్రేక్షకుల అభిరుచి తగ్గట్లుగా సినిమాలను నిర్మిస్తాడు. ఆయన దర్శకత్వంలో కూడా మరిన్ని సినిమాలు వస్తాయి అని ఆశతో ఎదురుచూస్తున్నారు. కరణ్ జోహార్ మాత్రం నిర్మాతగానే ఎక్కువ సినిమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాడు. ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా? కార్తీక్ ఆర్యన్ హీరోగా... సాధారణంగా ఒక నిర్మాత ఒకేసారి మూడు నాలుగు సినిమాలను నిర్మిస్తాడు. కానీ ఆ మూడు నాలుగు సినిమాలను ఒకే హీరోతో నిర్మించే సాహసం మాత్రం చేయడు, కానీ కరణ్ జోహార్ అదే పని చేస్తున్నాడు. బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కరణ్ జోహార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే వీరి కాంబినేషన్లో తూ మేరీ మై తేరా మై తేరా తు మేరీ సినిమా పూర్తయింది. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా కార్తీక్ ఆర్యన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కరణ్ జోహార్ బ్యానర్లో మరిన్ని సినిమాలు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే నాగ్ జిల్లా అనే సినిమాలో కరణ్ జోహార్ నిర్మాణంలో కార్తీక్ ఆర్యన్ నటిస్తున్నాడు. ఆ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రెండు సినిమాలు కరణ్ జోహార్ బ్యానర్లో ఇప్పటికే చేసిన కార్తీక్ ఆర్యన్ మరో సినిమాకు సైన్ చేశాడు అంటూ బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే... ఒకేసారి మూడు సినిమాలతో కరణ్ జోహార్ కార్తీక్ ఆర్యన్ హీరోగా కరణ్ జోహార్ నిర్మాణంలో రూపొందబోతున్న మూడవ సినిమాకి సందీప్ మోడీ దర్శకత్వం వహించబోతున్నాడు. ఇప్పటి వరకు కరణ్ జోహార్ బ్యానర్లో కార్తీక్ ఆర్యన్ చేసిన రెండు సినిమాలు రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీస్ కాగా సందీప్ మోడీ దర్శకత్వంలో చేయబోతున్న సినిమా పూర్తి స్థాయి యాక్షన్ చిత్రంగా ఉంటుందని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. కరణ్ జోహార్ ఈ ప్రాజెక్టు పట్ల చాలా ఆసక్తిగా ఉన్నాడట, అందుకే కార్తీక్ ఆర్యన్ తో నిర్మించిన మొదటి రెండు సినిమాలు విడుదల కాకముందే ఈ సినిమాను పట్టాలెక్కించేందుకు రెడీ అయ్యాడని సమాచారం అందుతుంది. సాధారణంగానే కరణ్ జోహార్ వంటి నిర్మాత బ్యానర్లో వచ్చే యాక్షన్ సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఒకింత ఆసక్తి ఉంటుంది. ఆయన తన జోనర్ కి దూరంగా జరిగి ఈ సినిమా చేస్తున్నాడు అందుకే ఈ సినిమా సక్సెస్ అవుతుందనే ధీమా వ్యక్తం అవుతుంది. మరి కొందరు మాత్రం కరణ్ జోహార్ కి ఏ సినిమా నిర్మించాలో అనే క్లారిటీ లేకపోవడం వల్లే కార్తీక్ ఆర్యన్ తో వరుస సినిమాలను నిర్మిస్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు.



# ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా?

రష్మిక మందన్న.. కన్నడ ముద్దుగుమ్మ అయినప్పటికీ టాలీవుడ్ లో సత్తా చాటి నేడు పాన్ ఇండియా హీరోయిన్గా చలామణి అవుతోంది. అది తక్కువ సమయంలోనే నాలుగు వేల కోట్లకు పైగా కలెక్షన్స్ బాక్స్ ఆఫీస్ వద్ద రాబట్టి.. స్టార్ హీరోలను సైతం ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఏ ఒక్క హీరోకి సాధ్యం కానీ అతి కష్టమైన రికార్డులను బ్రేక్ చేసి అందరి చేత ప్రశంసలు అందుకుంది రష్మిక.. తన నటనతోనే కాదు అందంతో ఆకట్టుకుంటూ నేషనల్ క్రష్ గా పేరు సొంతం చేసుకుంది. ఇకపోతే ఒకవైపు సినిమాలు మరొకవైపు సోషల్ మీడియాలో బిజీబిజీగా గడిపేస్తున్న ఈమె.. తన ఫోటోలను మార్ఫింగ్ చేయడం పై ఎప్పటికప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే... అయితే ఇప్పుడు మరొకసారి ఏఐ దుర్వినియోగంపై ఒక సుదీర్ఘ నోటు పంచుకుంది. ఎక్స్ వేదికగా రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవ్వడమే కాకుండా ఏఐని దుర్వినియోగం చేస్తూ తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వదిలిన వారికి గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. అధునాతన టెక్నాలజీ రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ టెక్నాలజీ మనిషికి ఉపయోగపడాలి కాని దుర్వినియోగం కాకూడదు. అయితే కొంతమంది ఈ ఏఐ రంగంలో అద్భుతాలు సృష్టిస్తుంటే మరికొంతమంది దీనిని తప్పు దోవలో ఉపయోగిస్తూ అటు సెలబ్రిటీలకు ఇటు సామాన్యులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా స్పందించడమే కాకుండా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం లేదా కోర్టును ఆశ్రయించడం లాంటివి చేశారు. అయితే ఇప్పుడు తాజాగా దీనిపై రష్మిక స్పందించింది. సమంతకు రాజ్ అదిరిపోయే గిఫ్ట్.. ఇకపై హైదరాబాద్ వస్తే.. రష్మిక తన ఎక్స్ ఖాతా ద్వారా.."మహిళలను లక్ష్యంగా చేసుకొని ఏఐని ఉపయోగిస్తూ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తుండడం కొంతమంది వ్యక్తులలో నైతిక క్షీణతను సూచిస్తోంది. నిజానికి ఇంటర్నెట్ ప్రతిబింబం లాంటిది కాదని గుర్తుపెట్టుకోవాలి. ఏదైనా వక్రీకరించగలిగే కాన్వాస్ ఇది. గౌరవప్రదమైన మెరుగైన సమాజం కోసం మాత్రమే ఏఐ ను వినియోగిద్దాం. నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టి బాధ్యతగా వ్యవహరిద్దాము. ఇక నిజాన్ని తయారు చేయగలిగినప్పుడే విచక్షణే మనకు గొప్ప రక్షణగా మారుతుంది" అంటూ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించే వారిని ఉద్దేశిస్తూ రష్మిక ఈ పోస్ట్ పెట్టింది. %సూశ్రీంశీ =ముస% – ఫంకీ రవితేజ అందుకే కాదన్నాడా..? ముఖ్యంగా ఇటువంటి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఏఐ ను తప్పుదోవ పట్టిస్తూ వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని.. మనుషుల్లాగా ప్రవర్తించని వారిని కఠినంగా శిక్షించాలి అంటూ డిమాండ్ చేసింది రష్మిక. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# అంతా దేవుడు దయ అనేసిన నటి!

ప్రణాళిక అన్నది అందరి విషయంలో ఒకేలా ఉండదు. కొందరి ప్రణాళిక సక్సెస్ అవుతుంది. మరికొంత మందిది ఫెయిల్ అవుతుంది. అందుకు కారణాలు అనేకం. కానీ దాని వెనుక దేవుడి రాత అన్నది ఒకటి రాసిపెట్టి ఉంటుందన్నది కొందరు నమ్మరు. మరికొంత మంది బలంగా విశ్వశిస్తారు. ఈ విషయంలో మలయాళ నటి సంయుక్తా మీనన్ తన కన్నా దేవుడినే ఎక్కువగా నమ్ముతానని చెప్పకనే చెప్పింది. కెరీర్ విషయంలో ఎన్నో ప్రణాళికలతో మొదలు పెడుతుంటాను. కానీ పరిణామాలు అందకు పూర్తి విరుద్దంగా సాగుతుంటాయంది – ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా? ముందు వెనకా అయిన చిత్రాలు బింబిసార విరూపాక్ష సార్ భీమ్లా నాయక్ చిత్రాలకు ఒకేసారి సంతకం చేసానంది. కానీ వాటి విడుదలలు మాత్రం అనుకున్న విధంగా జరగలేదంది. ముందు అనుకున్నది వెనక్కి వెళ్లింది. వెనుక అనుకున్నది ముందుగా రిలీజ్ అయింది. అదే తరహాలో ఇప్పుడు కూడా జరుగుతుందని తెలిపింది. స్వయంభూ నారీ నారీ నడుమ మురారీ అఖండ-2 తో పాటు పూరి జగన్నాద్ సినిమాలకు ఒకేసారి సంతకం చేసానంది. కానీ స్వయంభూ నారీ నారీ నడుమ మురారీ ఇప్పటికే విడుదలవ్వాలి. కానీ అలా జరగలేదు. వాటికంటే ముందే అఖండ 2 రిలీజ్ అవుతుంది. స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే... 2026 లో ఆరేడు రిలీజ్ లు: ఇలా రిలీజ్ అన్నది ముందు..వెనుక అవ్వడంపై తానెప్పుడూ నిరుత్సాహపడలేదంది. నా ప్రణాళిక కంటే దేవుడి ప్రణాళికగా అవి రిలీజ్ అవుతున్నాయనిపిస్తుంది. ఇలా సాగడమే మేలు అని అనిపిస్తుంది. దైవాన్ని మించి ఏదీ లేదు. అలా జరిగితే సంతోషమే కదా? అని చెప్పుకొచ్చింది. ఏడాది ముగింపులో అఖండ 2 తో రాబోతుంది. ఈ ఏడాది రిలీజ్ అవుతున్న ఒకే చిత్రమిది. కానీ 2026 లో మాత్రం సంయుక్త మీనన్ నుంచి వరుస రిలీజ్ లు క నిపిస్తున్నాయి. దాదాపు ఆరేడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. బాలీవుడ్ లో క్వీన్ ఆఫ్ క్వీన్స్ లో నటిస్తోంది. సమంతకు రాజ్ అదిరిపోయే గిఫ్ట్.. ఇకపై హైదరాబాద్ వస్తే.. ఆ వివరాల్లో మాత్రం గోప్యత: తెలుగులో స్వయంభూ నారీ నారీ నడుమ మురారీ, పూరి-విజయ్ సేతుపతి సినిమాల్లో నటిస్తోంది. మాలీవుడ్ లో రామ్, కోలీవుడ్ లో బెంజ్ లో నటిస్తోంది. ఆన్ సెట్స్ లో ఉన్న ఈ చిత్రాలన్నీ 2026లో రిలీజ్ అయ్యే చిత్రాలే. వీటిపై మంచి అంచనాలున్నాయి. 2024లో కూడా అమ్మడు హీరోయిన్ గా నటించిన సినిమా ఏదీ రిలీజ్ అవ్వలేదు. లవ్ మీ అనే చిత్రంలో గెస్ట్ అప్పిరియన్స్ తో అలరించింది. ఈ రెండేళ్లు గ్యాప్ ఇచ్చినా? కొత్త ఏడాది లో మాత్రం ఏడాదంతా సందడి చేయడం షురూ. అలాగే అమ్మడు మరికొన్ని కొత్త ప్రాజెక్ట్ లకు కమిట్ అయినట్లు ప్రచారం జరుగుతుంది. వాటి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచింది.

# ఫంకీ రవితేజ అందుకే కాదన్నాడా..?

ఐతే ఫంకీ సినిమా సెట్స్ మీదకు వెళ్లే ముందు అనుదీప్ కెవి మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చర్చ నడిచింది.




జాతిరత్నాలు సినిమాతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ అనుదీప్ కెవి నెక్స్ట్ కోలీవుడ్ స్టార్ శివ కార్తికేయన్ తో ప్రిన్స్ సినిమా చేశాడు. ఆ సినిమా కూడా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసింది. ఇక తన నెక్స్ట్ సినిమా ఫంకీతో వస్తున్నాడు అనుదీప్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుంది. రీసెంట్ గా రిలీజైన ఫంకీ టీజర్ చూసిన ఆడియన్స్ మరోసారి అనుదీప్ మార్క్ ఎంటర్టైనర్ లోడింగ్ అనేస్తున్నారు. బాలీవుడ్ స్టార్ తో దిల్ రాజు.. బ్లాక్ బస్టర్ ప్లాన్..! అనుదీప్ కెవి మాస్ మహారాజ్ రవితేజతో సినిమా.. ఐతే ఫంకీ సినిమా సెట్స్ మీదకు వెళ్లే ముందు అనుదీప్ కెవి మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చర్చ నడిచింది. ఐతే ఏమైందో ఏమో కానీ ఈ కాంబినేషన్ సినిమా పట్టాలెక్కలేదు. ఐతే రవితేజతో తీయాలనుకున్న ఆ సినిమానే విశ్వక్ సేన్ తో ఫంకీగా చేస్తున్నాడని ఇన్నర్ టాక్. ఫంకీ టీజర్ చూస్తే రవితేజ ఎందుకు ఈ సినిమా కాదనుకున్నాడా అన్న డిస్కషన్ మొదలైంది. ఐతే ఫంకీ సినిమాలో హీరో ఒక డైరెక్టర్ సో ఆల్రెడీ రవితేజ నేనింతే సినిమాలో డైరెక్టర్ గా చేశాడు. బహుశా అందుకే అనుదీప్ ఆఫర్ ని రిజెక్ట్ చేసి ఉండొచ్చని అంటున్నారు. ఐతే మరో పాయింట్ ఏంటంటే మాస్ జాతర కోసం రవితేజ అనుదీప్ ఫంకీ కాదనుకున్నాడని చెబుతున్నారు. ఐతే ఫంకీ ఇంకా రిలీజ్ కాలేదు టీజర్ కూడా ఆసక్తిగా ఉంది. కానీ రవితేజ మాస్ జాతర రిలీజై డిజాస్టర్ అనిపించుకుంది. ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా? రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా,, సో రవితేజ ఫంకీ చేసి ఆ సినిమా చేయకుండా ఉండాల్సిందని ఫ్యాన్స్ అంటున్నారు. ఇంతకీ విశ్వక్ సేన్ ఫంకీ అనుదీప్ నిజంగానే రవితేజతో చేయాలని అనుకున్నాడా లేదా మరో కథతో రవితేజతో అప్రోచ్ అయ్యాడా అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రవితేజతో అనుదీప్ వేరే కథ చెప్పి ఉంటే మాత్రం ఫంకీ తర్వాత రవితేజకు అనుదీప్ మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా చేస్తున్నాడు రవితేజ. ఈ సినిమా తర్వాత శివ నిర్వాణ డైరెక్షన్ లో సినిమాకు రెడీ అవుతున్నాడు. స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే... కాస్త లేట్ అయినా కూడా రవితేజ ఎనర్జీకి అనుదీప్ మార్క్ కామెడీ సినిమా ఒకటి పడితే చూడాలని తెలుగు ఆడియన్స్ ఆశిస్తున్నారు. ఈ కాంబో సెట్ అయితే మాత్రం ఫుల్ ఆన్ ఎంటర్టైనర్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. రవితేజ కూడా వరుస ఫ్లాపులతో కాస్త డిజప్పాయింట్ తో ఉన్నాడు. అందుకే హిట్ ఇచ్చే డైరెక్టర్ వేటలో పడ్డాడు మాస్ రాజా. ఫంకీ హిట్ పడితే మాత్రం తప్పకుండా రవితేజ, అనుదీప్ కాంబో కుదిరే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు.



# ‘అఖండ 2’ సెన్సార్ పూర్తి.. రన్ టైమ్ లాక్, రిపోర్ట్ ఎలా ఉందంటే?

లేటెస్ట్ గా అందిన సమాచారం ప్రకారం, ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ జారీ చేసింది.



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ దగ్గర మినిమమ్ గ్యారెంటీ అనే పేరుంది. ‘అఖండ’ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ‘అఖండ 2: తాండవం’ సినిమా విడుదలకు సిద్ధమైంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు తాజాగా పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యుల నుంచి సినిమాకు ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది, రన్ టైమ్ ఎంత లాక్ చేశారనే విషయాలపై ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బాలీవుడ్ స్టార్ తో దిల్ రాజు.. బ్లాక్ బస్టర్ ప్లాన్..! లేటెస్ట్ గా అందిన సమాచారం ప్రకారం, ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ‘%ఖ/ూ%’ సర్టిఫికెట్ జారీ చేసింది. ఇక సినిమా నిడివి విషయానికి వస్తే, 2 గంటల 45 నిమిషాల రన్ టైమ్ ను లాక్ చేశారు. సాధారణంగా భారీ కమర్షియల్ సినిమాలకు ఈ మాత్రం నిడివి ఉండటం సహజమే. అయితే ఈసారి ఆడియెన్స్ ను ఎంగేజ్ చేసేలా ఉందా లేదా అనేదే ముఖ్యం. సెన్సార్ సభ్యుల నుంచి మాత్రం సినిమా పట్ల సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. సినిమాలో ప్రధానంగా యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్ గా నిలుస్తాయని రిపోర్ట్స్ చెబుతున్నాయి. సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పే సన్నివేశాలు, దానికి సంబంధించిన డైలాగులు బాలయ్య మార్క్ లో ఉంటాయట. మొదటి పార్ట్ తో పోలిస్తే, ఇందులో చూపించే ప్రపంచం, విజువల్స్ కొంచెం కొత్తగా, ఫ్రెష్ గా ఉంటాయని టాక్ వినిపిస్తోంది. ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా? దర్శకుడు బోయపాటి శ్రీను కథ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూనే, బాలకృష్ణ అఘోరా పాత్రను మరో మెట్టు ఎక్కించేలా డిజైన్ చేశారని అంటున్నారు. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా, మదర్ సెంటిమెంట్, శివుడికి సంబంధించిన అంశాలు కథలో అంతర్లీనంగా సాగుతాయని సమాచారం. బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీ ఫ్యాన్స్ కోరుకునే విధంగానే ఉండబోతోందట. సెన్సార్ పూర్తయిన తర్వాత అధికారుల నుంచి టీమ్ కు అభినందనలు దక్కాయని, అన్ని భాషల్లోనూ ఇదే రకమైన రెస్పాన్స్ ఆశిస్తున్నామని నిర్మాతలు భావిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై నిర్మించిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ లాక్ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో బుకింగ్స్ ఓపెన్ అవ్వగా, బుక్ మై షోలో సినిమా ట్రెండింగ్ లో ఉంది. బయట వినిపిస్తున్న సెన్సార్ టాక్ డీసెంట్ గానే ఉన్నా, అసలు ఫలితం ఎలా ఉంటుందో తెలియాలంటే డిసెంబర్ 5 వరకు ఆగాల్సిందే. మొత్తానికి ఎలాంటి కట్స్, ఇబ్బందులు లేకుండా ‘అఖండ 2’ రిలీజ్ కు లైన్ క్లియర్ అయ్యింది.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com